విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 27, ఆగస్టు 2023

మోదీని తరిమికొట్టి..దేశాన్ని రక్షించుకుందాం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు

విశాలాంధ్ర-డోన్ : మోదీని తరిమికొట్టి-దేశాన్ని రక్షించుకుందామని, జగన్ ఏకపక్ష నిరంకుశ పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించుకుందా మని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం మండల కార్యదర్శి ఎస్.పులిశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లాకార్యదర్శి ఎన్. రంగనాయుడులు మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయకత్వంలో ఈనెల 17 న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ నుంచి సెప్టెంబర్ 8న తిరుపతిలో ముగుస్తుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశ సమగ్ర అభివృద్ధికి రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీని దేశం నుండి తరిమి కొట్టండి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో బస్సుయాత్ర ప్రారంభమైందన్నారు.మోడీ 8ఏళ్లలో మతోన్మాదం పెరిగిందన్నారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ దాడులు చేయిస్తున్నాడన్నారని ఆరోపించారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు మోడీ అనుకూలంగా వ్యవహరిస్తూ... వారి ఆస్తులను రెట్టింపుచేస్తున్నాడన్నారు.దేశ ప్రయోజనాలు, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే అందరూ ఏకమై మోడీని గద్దె దించాలన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి తల వంచుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెడుతూన్నదన్నారు. వై.యస్. రాజశేఖర్ రెడ్డి నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులకు ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో విలువ లేకుండా పోయిందన్నారు. సిద్దేశ్వరంఅలుగు,గుండ్రేవుల ప్రాజెక్టుల ఏమైందన్నారు.రాష్ట్రంలో ఇసుక, భూమాఫియా చెలరేగి పోయిందన్నారు. రాష్ట్రంలో ఐటిరంగం,విద్య, వైద్యం సరిగా లేదన్నారు.అభివృద్ధి పేరుతో పేదలు రుద్రాక్షగుట్టలో నిర్మించుకుంటున్న ఇళ్లను కూల్చిన మంత్రి బుగ్గన వారికి ఇళ్ల స్థలాలు ఎక్కడని సూటిగా ప్రశ్నించారు. కరువుతో అల్లాడుతున్న డోన్ నియోజకవర్గాన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించి, రైతులకు ఎకరాకు రూ.30 వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగా బ్యాంక్ రుణాలు రద్దు చేయాలని కోరారు.

సెప్టెంబర్ 1న నంద్యాలలో సీపీఐ బస్సుయాత్ర, భారీ బహిరంగ సభ,3న డోన్‌లో సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ ప్రజా సంఘాల నాయకులు విజయవంతం చేయాలని కోరారు.ఈసమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, కౌన్సిలర్ సుంకయ్య, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, సీపీఐ పట్టణ కార్యదర్శి బి. నారాయణ, నాయకులు రామ్మోహన్ ఉన్నారు.

నీటి ప్రాజెక్టులు పూర్తితోనే రత్నాలసీమ సాధ్యం

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: అసంపూర్తిగా ఉన్నటువంటి నీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంతోనే రత్నాలసీమ సాధ్యం సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మండ్లెంలో రైతులతో కలిసి రాష్ట్రస్థాయి సదస్సు కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన కరువు పీడిత రాయలసీమ పట్ల వైసీపీ, బీజేపీ వైఖరిని నిరసిస్తూ రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని నికరజలాలు కేటాయించాలని కోరుతూ సెప్టెంబర్ 1న నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి రైతు సదస్సును జయప్రదం చేయాలని 'రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి' అన్న నినాదంతో ఈనెల 17 నుండి

ప్రారంభమైన సీపీఐ బస్సుయాత్ర సెప్టెంబర్ 1న నంద్యాలకు చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈసదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి సురేష్, ప్రసాదు రైతులు నాగన్న, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

కలెక్షన్ సెంటర్ పరిశీలించిన ఎంపీ

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో రూ. 15 లక్షలతో నిర్మిస్తున్న కలెక్షన్ సెంటర్‌ను నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రేనాటి సూర్యచంద్రుల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్షన్ సెంటర్ నిర్వహణ జరుగుతుందన్నారు. నిర్మాణం పూర్తి అయితే రైతులు పండించిన పంటలను సేకరణ చేసి వాటిని మార్కెటింగ్ సదుపాయం అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు పండించిన వివిధ రకాల పంటలను ఇక్కడే గ్రేడింగ్ చేసి నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు విక్రయించడం జరుగుతుందన్నారు. తద్వారా రైతులకు గిట్టుబాటు ధరలభించే అవకాశం ఉందన్నారు. ఇందుకు కావలసిన మౌలిక సదుపాయాలు కూరగాయల మార్కెట్లో కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సింజంట కంపెనీ ప్రతినిధులు వైద్యనాథన్, నరేంద్ర, రైతు సలహా మండలి చైర్మన్ పోచా రాధాకృష్ణారెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బుడ్డా విష్ణువర్ధన్ రెడ్డి, ఉద్యానవనశాఖ అధికారిని ధరణిలు పాల్గొన్నారు.

ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి ట్రస్ట్ సేవలను మరింత విస్తృత పరుస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని రాయల్టీ చెక్‌పోస్ట్ సమీపంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ సేవా ట్రస్ట్ ద్వారా ప్రజలకు పలు సేవలను అందిస్తున్నామన్నారు.కొలిమిగుండ్ల, బెలుం గ్రామాలలో ట్రస్ట్ ద్వారా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. బెలూం గ్రామంలో రజకులకు దోబీ ఘాట్, హిందూ స్మశాన వాటిక ఏర్పాటు, అవసరమైన పేదలకు ఆర్థిక సహాయం అందించామన్నారు.త్వరలోనే అనంతపురం -నంద్యాల జిల్లా సరిహద్దులో రాయల్టీ చెక్‌పోస్ట్ వద్ద, తిమ్మనాయుని పేట జంక్షన్ లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ట్రస్టు ముందుంటుందన్నారు. చంద్రయాన్-3 విజయవంతంచేసిన శాస్త్రవేత్తలకు ఆయన పేరు పేరునా అభినందనలు తెలిపారు. వీరి వెంట బందార్లపల్లి కేశవ, కంబయ్య తదితరులు ఉన్నారు.

వీరారెడ్డి గన్ లైసెన్స్ రద్దు చేయాలి

ఏపీయూడబ్ల్యుజె జర్నలిస్టుల రిలే దీక్షలకు మాజీమంత్రి సంఘీభావం

విశాలాంధ్ర-నంద్యాల: అవినీతి అక్రమాలపై వార్తలు రాసి ప్రజలను చైతన్యవంతులు చేసే పాత్రికేయులపై దాడులు చేసి తిరిగి వారిపైనే అక్రమ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 5 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పాత్రికేయులకు ఆమె సంఘీభావాన్ని తెలిపారు.ఎపియుడబ్లుజె రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మధు, చలంబాబులు ఆమెకు స్వాగతం పలికారు. శనివారం 5వ రోజు దీక్షలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, కమిటీ సభ్యులు నాగమణి, ఎలిజబెత్ రాణి, రామసుబ్బయ్య, భరత్ కుమార్, సాల్మన్ రాజు, మోషేస్ రాజు, శివకుమార్ నాయుడు, ఇమ్రాన్, హుసేన్ భాష, బాధితుడు మధు తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు మేడా మురళి పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగాధర్, రమేష్, చంద్రశేఖర్, పేసల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మహానంది మీడియా మిత్రులపై దాడి చేయడమే కాకుండా వారిపై తప్పుడు కేసులు పెట్టడం దారుణ మన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామస్థాయి నాయకులకు ఇష్టారాజ్యంగా గన్ లైసెన్స్ ఇవ్వడం అమానుషమని పేర్కొన్నారు. ఎస్పీ రఘువీర్ రెడ్డి స్పందించి ఇప్పటికైనా వీరారెడ్డి, అతని అనుచరులను అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పాత్రికేయులు జరుపుతున్న పోరాటానికి తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివెయ్యాలన్నారు. కార్యక్రమంలో ఎపియుడబ్లుజె కమిటీ సభ్యులు, జర్నలిస్టులు కనకరాజు, ప్రదీప్, విజయ్, శరత్, హిదాయత్, చల్లా మధు, ఫిరోజ్, బాలు నాయక్, జనార్ధన్, మధు గౌడ్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పరమేశ్వరయ్య పాల్గొని మద్దతు తెలిపారు. సాయంత్రం దీక్షలను జిల్లా ఉమ్మడి కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్యాం సుందర్ గుప్త, నాయకులు నాగరాజు, సతీష్‌లు విరమింపజేశారు.

కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని సాదుకొట్టం గ్రామానికి చెందిన సంగు శ్రీనివాసరెడ్డి తండ్రి సంగు పెద్ద వెంకటసుబ్బారెడ్డి(65) అనారోగ్యంతో మరణించినందున మాజీఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అక్కడికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాల వేశారు.బాధితుడి కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సాను భూతి తెలియజేశారు.



రైతులకు పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - నంద్యాల: రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులు సాగు చేసిన ప్రతి పంటను అంతర్జాలంలో విధిగా నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సేవకులను జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జీలాని సమూన్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని పెద్దకొట్టాలలోని రైతుభరోసా కేంద్రం, సచివాలయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్ర పరిధిలో ఎంత మంది రైతులు పంటసాగు చేసుకున్నారు, ప్రధానంగా ఏఏ పంటలు వేశారనే వివరాలను విలేజ్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా ఆర్బికె పరిధిలో 250 ఎకరాలు ఉండగా, 150 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేసుకున్నారని కలెక్టర్‌కు నివేదించారు. రసాయనక ఎరువులు, బయో పెస్టిసైడ్స్ తదితర ఫిర్యాదులపై కలెక్టర్ ఆరా తీశారు.అంతకుముందు కలెక్టర్ గ్రామ సచివాలయాన్ని సందర్శించి హాజరు పట్టికతో పాటు స్పందనకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించారు. బూత్‌స్థాయి అధికారులు ఇంటింటి ఓటరు జాబితా పరిశీలనలో ఒకే ఇంటిలో పది మంది ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న గృహాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఏపీ వైయస్సార్ క్రాంతి పదం వివోఏ యూనియన్ ఆధ్వర్యంలో వివోఏల సమస్యలపై శాసన సభ్యులు గంగుల బిజేంద్రరెడ్డిని శనివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు ఎంవి నరసింహులు మాట్లాడుతూ వివోఏలకు ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం రూ.26 వేల పెంపుతో పాటుగా రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. వివోఏలు పలు రకాల పనులను చరవాణిలోనే చేస్తున్నందున వాటికి సౌకర్యం, వివోఏల గౌరవేతనం వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎమె&మ్మెల్యేకు అందించినట్లు వారు స్పష్టం చేశారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ వివోఏల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.వినతిపత్రం అందించిన వారిలో నాయకులు రత్నం, మధు, పుల్లన్న, బలరాం, రాజబాబు, సుభాష్, విజయరాణి, మరియమ్మ తదితరులున్నారు.

ఓటరు జాబితా పరిశీలన పక్కాగా చేపట్టాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : ఓటరు జాబితా పరిశీలన పక్కాగా చేపట్టాలని ఈఆర్ఓ కామేష్ రావు పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా పరిశీలనపై నియోజవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈఆర్ఓ కామేష్‌రావు హాజరయ్యారు. ఆయన తహశీల్దార్లు, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఈసందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ ఇంటింటి ఓటరు జాబితా పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా పక్కాగా రూపొందించాలన్నారు. అనంతరం పట్టణంలో ఓటర్ సర్వే ఏ విధంగా జరుగుతుందని ప్రత్యేకాధికారి శ్రీనివాస్ యాదవ్, తహశీల్దారుతో కలిసి ఇంటింటికెళ్లి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

బన్నూరులో గ్రామసభ

విశాలాంధ్ర-మిడుతూరు : మండల పరిధిలోని 49 బన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో స్వామితత్వపై గ్రామసభ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ భూదేవి తెలిపారు. ఎంపీడీవో నాగశేషాచలరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. శనివారం మండల పరిధి లోని 49బన్నూరు పంచాయితీ స్వామితత్వ (ఇంటి ఇంటి కొలతలు వేసి హక్కుదారులకు యాజమాన్య పత్రములు జారీచేయు) పథకానికి సంబంధించి ఎంపిక చేయడం కోసమే ఈ గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు.పంచాయితీ కార్యదర్శులు వీరారెడ్డి, బిజాన్‌బి,సర్వేయర్ అజీమ్‌భాష, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు అండగా ఉంటాం..

విశాలాంధ్ర బనగానపల్లె: మండల పరిధిలోని పలుకూరుకు చెందిన వైసీపీ కార్యకర్త మల్లేష్‌రెడ్డి గత కొంతకాలంగా గుండెకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండంశేషి రెడ్డి ఇంటి కెళ్లి మల్లేష్ రెడ్డిని పరామర్శించి ఆయనకు మనోధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. వారివెంట సచివాలయ కన్వీనర్లు కాటసాని పుల్లారెడ్డి, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

పుస్తక ఆవిష్కరణ



విశాలాంధ్ర- మిడుతూరు: మండల కేంద్రమైన మిడుతూరులో రెడ్ల ఘనచరిత్ర పుస్తక ఆవిష్కరణ జిల్లా రెడ్డి కమ్యూనిటీ డెవలంమెంట్ సొసైటీ అధ్యక్షులు డా.వీరం మురళీధర్‌రెడ్డి, సభ్యుల ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. కార్య క్రమంలో అచల పీఠం- ఆశ్రమం పూర్ణానంద రాజయోగి లక్ష్మీ నారా యణ, అచల పూర్ణానంద రాజయోగిని, పోరెడ్డి లక్ష్మీదేవమ్మ, ఆయా ప్రాంతాల నుంచి హాజరైన భక్తులు ఆర్.సి.డి.ఎస్.సంస్థ సభ్యులు, పలు ఆశ్రమాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

విశాలాంధ్ర-వెలుగోడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్నటువంటి పథకాలు గురించి విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల వైసీపీ మండలఅధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జెసీఎస్ కన్వీనర్ తిరుపంరెడ్డిలు సంయుక్తంగా తెలిపారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన వెలుగోడులోని సచివాలయం-2 లో గ్రామ సచివాలయ కన్వీనర్, గృహసారథులకు వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు నిర్వహించ వలసిన బాధ్యతలు, ప్రభుత్వం అందిస్తున్న బీమాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు.అలాగే నవరత్నాలు, ప్రభుత్వ పథకాలు గురించి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్, షంషేర్ ,తెలుగు రమణ, జాకీర్, రంగయ్య, సచివాలయ కన్వీనర్ గృహసారథులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : ఓటర్ల జాబితాపై సూపర్వైజర్లు,బిఎల్ఓలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో వెంకటరెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన ఓటరు నమోదు,తొలగింపు,సవరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ బిల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను చూసే సమయంలో కఠినమైన నియమాలను అలవర్చుకోవాలని, అందులో ముఖ్యంగా చనిపోయిన వారు ఓటర్ లిస్ట్‌లో ఉండకూడదని, అలాగే ఓటు వేసే సమయానికి కుటుంబం మొత్తం ఒకే పోలింగ్‌కేంద్రం పరిధిలోకి రావాలని,ఆ పరిధిలో లేకుండా పక్క పోలింగ్ కేంద్రం ఉంటే వారందరినీ ఒకే పోలింగ్ కేంద్రంలోకి చేర్చాలని,రిపీటెడ్ ఓటర్ల పై జాగ్రత్త అవసరమని,100 సంవత్సరాలు దాటిన ఓటర్లు ఉంటే,వారు నిజంగా బతికే ఉన్నారా లేక వయస్సు తప్పు దొర్లిందా అనేది సరి సరిచూసుకోవాలని, ఒకే ఇంటి నెంబర్ పై పది మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉంటే అక్కడ బోగస్ ఓటర్లు ఉన్నారనే దానికి బలమైన సంకేతం వెళ్తోందని,వారి పట్ల జాగ్రత్త వహించి తొలగింపు,సవరణ చర్యలు చేపట్టాలని,వీటిలో ఏనియమాన్ని ఉల్లంఘించినా క్రిమినల్ చర్యలు తీసుకున్న అవకాశం ఉందని, వీటన్నింటిపై సూపర్వైజర్లు పరిశీలన చేసి నమోదు,తొలగింపు, సవరణ చేపట్టాలని,లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్డిఓ హెచ్చరించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ రంగనాయక్,నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబు, ఆర్ఐ శ్రీదేవి, సూపర్వైజర్లు,బిఎల్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : దేశానికి మదర్ థెరిసా చేసిన సేవలు

ఆమోగమని ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని వెలుగు ఏపిఎం అంబమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మదర్‌థెరిసా జయంతి పురస్కరించుకొని కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా వెలుగు ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ అనాధలకు కుష్టి రోగులకు మదర్ థెరిసా చేసిన సేవలు మరవలేని వని ఆమె అన్నారు. మదర్ తెరిసా 1910 ఆగస్టు 26 యుగస్లీ వియా దేశంలో జన్మించిందని ఆమె అన్నారు. చిన్నతనంలోనే ఆమె సేవా గుణం అలవర్చుకొని పేదలకు సేవ చేయాలని ఉన్నత ఆశయంతో కలకత్తా మురికి వాడల నుండి కుష్టి రోగులకు సేవ చేయడం ప్రారంభించారు అని ఆమె తెలిపారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చు కోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏవోలు, గ్రామ సంఘాల లీడర్లు ,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: పట్టణంలోని కె.వి సుబ్బారెడ్డి ఉన్నత పాఠశాలలో శనివారం మదర్‌థేరిసా జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు, కళాశాల డైరెక్టర్ ఓబన్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రైవేట్ పాఠశాలల డివిజన్ అధ్యక్షులు అమీర్‌భాష హాజరై మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈప్రపంచంలో ఐకమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతోమంది అనాధలకు ప్రేమను పంచింది మదర్ థెరిసా అన్నారు. ఎందరో అభాగ్యులకు ఎనలేని సేవలు అందించారని వారు కొనియాడారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

అవుకులోని ఆదర్శ పాఠశాలను తనిఖీ చేస్తున్న ప్రవీణ్ ప్రకాష్

బనగానపల్లెలో అధికారులతో వివరాలు తెలుసుకుంటూ..

విశాలాంధ్ర -అవుకు :ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆదర్శ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులను బైజూస్ ట్యాబులను ఓపెన్ చేయమని అడగ్గా విద్యార్థులు ఎవరు సరైన సమాధానాలు చెప్పక పోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బోధన పనితీరు మెరుగుపరుచుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని ఒకటో సచివాలయాన్ని తనిఖీ చేసి వాలంటరీ ఇలా పనితీరును అడిగి తెలుసుకున్నారు. విద్యా సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేడీ కృష్ణారెడ్డి, డీఈవో సుధాకర్ రెడ్డి, డిఐఈఓ సునీత, ఆర్జెడి రవికుమార్, విద్యాధికారి శ్రీధర్‌రావు, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

బనగానపల్లెలో :

నియోజకవర్గ కేంద్రమైన బనగాన పల్లెలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకా ష్ శనివారం ఆకస్మికత తనిఖీలు నిర్వహించారు. బనగానపల్లె పట్టణంలోని కొండపేట ప్రాథమికోన్నత పాఠశాల, మూడవ సచివాలయం, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నలు వేసి వారి పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ సుధాకర్, ఎంఈఓ స్వరూప, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

మేడ నుంచి దూకి.. విద్యార్థి ఆత్మహత్యాయత్నం

గాయపడి.. చికిత్స పొందుతున్న విద్యార్థిని దీపిక

విద్యార్థినులను విచారిస్తున్న సీఐ హనుమంత నాయక్

విశాలాంధ్ర - చాగలమర్రి : స్థానిక కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఇంటరు ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న దీపిక మేడ పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానిక విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా అవుకు మండలం ఉప్పలపాడుకు చెందిన రమేష్, వెంకటసుబ్బమ్మ దంపతుల కుమార్తె దీపిక గతేడాది చాగలమర్రి. కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఇంటరు బైపీసీ ప్రథమ సంవత్సరంలో చేరింది. ఇంటరు మొదటి సంవత్సరం కొన్ని సబ్జెక్టు, ఫెయిల్ అయ్యింది. "ఈ ఏడాది ద్వితీయ సంవత్సరం కొనసాగిస్తుంది. స్థానిక పాఠశాలలో శనివారం ఉదయం అల్పాహారం తిన్నాక తోటి స్నేహితులతో కూడా తాను చనిపోతానని చెబుతూ పాఠశాల భవనం పైకి పరుగు తీసింది. తోటి విద్యార్థినులు అడ్డుపడే లోపే మేడపై నుంచి కిందకు దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే సిబ్బంది విద్యార్థినిని స్థానిక కేరళ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యానికి నంద్యాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్వో సునీత, కొందరు ఉపాధ్యాయినులు ఆసుపత్రికి వచ్చి విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. విద్యార్థిని తీవ్రంగా గాయపడడంతో ఎలాంటి సమాచారం చెప్పలేకపోయింది. వెంటనే 108 వాహనంలో నంద్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు కస్తూర్బా ఎస్వోతో చర్చించి తాము మెరుగైన వైద్యం కర్నూలులో చేయిస్తామని లేఖరాసిచ్చి కర్నూలుకు విద్యార్థినిని తరలించారు. విద్యార్థిని, తల్లిదండ్రుల వెంట స్థానిక పాఠశాలలోని ఒక ఉపాధ్యాయినిని కూడా పంపారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతనాయక్ స్థానిక పాఠశాలకు చేరుకుని తోటి విద్యార్థినులను, ఉపాధ్యాయినులను విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి, ఉదయం డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయినిలు విద్యార్థిని ఇలా మేడపై నుంచి దూకుతుంటే ఎందుకు నిర్లక్ష్యం వహించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పాఠశాలలో బోధనా సిబ్బంది ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందా? లేక తను చదవలేనని మనోవేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందా? అన్న పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

భక్తుల సౌకర్యార్థమే కల్యాణ మండపం ఏర్పాటు

విశాలాంధ్ర బనగానపల్లె : మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి కల్యాణ మండపం స్థల దాత, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమా మహేశ్వరమ్మ దంపతులు శనివారం భూమి పూజచేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కుటుంబసమేతంగా ఆలయ గర్భగుడిలో స్వామివారికి అర్చన, ప్రత్యేక అభిషేకాలు చేసారు. వారికి ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శాలువలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం వారు కళ్యాణమండపం నిర్మాణానికి సంబంధించి భూమిపూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ యాగంటి పరిసర ప్రాంతాల గ్రామస్తులు ,సామాన్య భక్తులు తక్కువ ఖర్చుతో వారి ఇంట జరిగే శుభకార్యాలు జరుపుకోవలన్న సేవా సంకల్పంతో ఈ కళ్యాణమండపం నిర్మాణ చేపట్టినట్లు తెలిపారు. తమ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం వితరణ గావిస్తున్న శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం సేవా ట్రస్ట్ తరపున కల్యాణ మండపం నిర్మాణం కొరకు ఎకరా స్థలం, రూ.30 లక్షలు కాంట్రిబ్యూషన్ ఇవ్వడంతో టీటీడీ దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.3 కోట్లు కార్పస్ ఫండ్ కింద నిధులను మంజూరు చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటసాని తనయుడు, వైసీపీ యువనేత కాటసాని శివ నరసింహా రెడ్డి, ఆయన సతీమణి కాటసాని రూపశ్రీరెడ్డి, ఎమ్మెల్యే కుమార్తె, ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, మల్కిరెడ్డి దస్తగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దోనపాటి యాగంటిరెడ్డి,ఆలయ పూజారులు మహేశ్ శర్మ, సత్యనారాయణ శర్మ, దేవేంద్రశర్మ, రాఘవేంద్ర శర్మ, కిషోర్ శర్మ,మంజునాథ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ కుమార్,టీటీడీ డీ ఈ మన్మధరావ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 27, ఆగస్టు 2023

రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి,అనే నినాదంతో ఆగస్టు 17న విశాఖపట్నంలో ప్రారంభమైన బస్సు యాత్ర సెప్టెంబర్ 2న పత్తికొండకు చేరుకోవడం జరుగుతుందని,ఈ బస్సు జాతను జయప్రదం చేయాలని కోరుతూ బస్సు జాతక సంబంధించిన గోడ పత్రిక శనివారం సంజీవ్‌నగర్ కొట్టాలు బీడులో ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మరియు సిపిఐ కార్యాలయంలో వేరువేరుగా విడుదల చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడ్,సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, తెలిపారు సందర్భంగా మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలోని వ్యవస్థలన్ని నిర్వీర్య మై పోయాయని అన్నారు. దళితులు, మైనారిటీలు, వామ పక్షాలు, కవులు, కళాకారులపై దాడుల పరంపర కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక హెూదా విభజన హామీలు విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు తదితర అంశాలలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి తలమానికంగా నిలిచిన, 32 మంది విద్యార్థుల ప్రాణత్యాగాలు, వామపక్ష ప్రజాప్రతినిధులు పదవీ త్యాగాలతో ఏర్పాటు చేయబడిన విశాఖ ఉక్కు పరిశ్రమను సైతం అమ్మకానికి పెడితే రాష్ట్రంలోని వైసీపీ,టీడీపీ, జనసేన పార్టీలు చోద్యం చేస్తున్నాయని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో మోదీ చేసిన దుర్మార్గాన్ని ఎండ గట్ట దానికి సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర సెప్టెంబర్ 2న పత్తికొండకు చేరుకోవడం జరుగుతుందని కాబట్టి ఎమ్మిగనూరు నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున సిపిఐ శ్రేణులు పత్తికొండకి తరలి వెళ్లాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కేసి జబ్బర్, దాదావలి,ఈరమ్మ, ఊరుకుందమ్మ, రాణి, నాగవేణి,సులోచన, సమీవుల్లా,రాజీవ్, హనుమంతు తిమ్మ గురుడు,రవి మల్లికార్జున గౌడ్,కాజా, నరసింహులు, ఖాదర్ సమీర్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

వేదవతి ప్రాజెక్ట్ నిర్మాణ సాధన కోసం తరలిరండి

హెూలగుంద : వేదావతి సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణ సాధన కోసం ప్రజలు రైతులు సీపీఐ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు మేధావులు అధిక సంఖ్యలో తరలి రావాలని మండల కార్యదర్శి పెద్ద హేటమారప్ప విజ్ఞప్తి చేశారు.దేశాన్ని కాపాడండి రాష్ట్రాన్ని రక్షించండి అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర బస్సుయాత్ర సెప్టెంబర్ 2న ఆలూరులోకి ప్రవేశిస్తుందన్నారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి లక్ష ఎకరాలకు సాగునీరు తాగునీరు ఇవ్వాలని కోరుతూ వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని వర్తింపు చెయ్యాలని - ఆలూరులో జరుగుతున్న వేదవతి గర్జన బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అందులో భాగంగా మండల పరిధిలోని సులువాయి, సమ్మతిగిరి, ముగుమాన్ గుందా గ్రామాల్లో ప్రజలను కలిసి వివరించారు. సెప్టెంబర్ 2న ఆలూరు లో జరుగు వేదవతి నది గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

కార్యక్రమంలో సీపీఐ పార్టీనాయకులు కృష్ణయ్య, అసేన్ భాష, సలాంసబ్, హినయిత్, కాశిం, అబిసబ్, తిక్కప్ప, శంక్రప్ప, వన్నుర్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల నుంచి దేశాన్ని... పిచ్చి తుగ్లక్ పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర -కోసిగి : మతోన్మాదుల నుంచి దేశాన్ని పిచ్ తుగ్లక్ పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రక్షించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి ఓంకార స్వామి, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేష్ లు శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం ముందు బస్సు యాత్రకు సంబంధించి గోడపత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాల నుంచి దేశాన్ని, రాష్ట్రాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఈనెల 17 నుండి సెప్టెం బర్ 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 2 ఆలూరు లోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారీ బహిరంగా సభ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపడుతున్నప్పటి నుంచి ప్రజాస్వామ్యంను ఖూనిచేస్తూ దేశంలో దాడులు చేస్తూ కులం,మతం అంటూ వారి స్వార్థ రాజకీయాల కోసం ప్రజల మధ్యన ఉన్న ఐక్యతను పోగొడుతున్నారన్నారు. మణిపూర్ జరిగిన సంఘటన బిజెపి ప్రభుత్వమే పరోక్షకంగా చేయించిందన్నారు. ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ, అమిత్ షా మణిపూర్ సీఎంలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ గవర్నమెంట్ వ్యవస్థనే రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బిజెపి వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్రంలో ఎన్నికల సమయంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం పిచ్ తుగ్లక్ పరిపాలన కొనసాగుతుందని , అధికారం రాకముందు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా,విభజన హామీలను అమలు కావాలంటే వైసిపి ప్రభుత్వం రావాలంటూ అధికారం వచ్చిన అనంతరం తనపై ఉన్నటువంటి కేసులకు లొంగుబడి కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేశారన్నారు.విశాఖ ఉక్కు కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేసి విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రాణ త్యాగం, పోరాటం చేసి సాధించారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కుకి గనులను కేటాయించకుండా నష్టాల్లో ఉందని ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు. కావున ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్తామని దేశంలో జరుగుతున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకి కమ్యూనిస్టులు నాంది పలికారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసుకుంటూ సిపిఐ బస్సు యాత్రకు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సిద్ధప్ప, భీమయ్య, ఎల్లయ్య, ఉల్లిగప్ప, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అంజి, సహాయ కార్యదర్శి వీరేష్, స్వచ్ఛ భారత్ కార్మికులు లక్ష్మన్న, అబ్రహం, ముకన్నలు పాల్గొన్నారు.

కొత్తకోట చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

విశాలాంధ్ర : కోడుమూరు : అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి తన ఉనికి కోసం మా నాయకుడు,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిపై చేసిన చౌకబారు ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని జడ్పిటిసి రఘునాథరెడ్డి హితవు పలికారు. శనివారం పట్టణంలోని స్థానిక సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వైద్య విభాగంనాయకులు ఆదిమూలపు సతీష్,వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి ప్రస్తుతం ఏ పార్టీలో కొనసాగుతున్నారో ఆయనకే తెలియదని,ఏ రాజకీయ పార్టీ ఆయన సేవలు వినియోగించుకునేందుకు సిద్ధంగా లేని దుస్థితిలో ఆయన ఉన్నారని ఎద్దేవా చేశారు.మా నాయకుడు కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని విమర్శించే ముందు ఆయన గతమేమిటో తెలుసుకోవాలన్నారు. ఏ పార్టీలో స్థానం లేకపోయేటప్పటికి కొత్తకోట డిప్రెషన్‌కు లోనై మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని,ఏదో జిల్లాలో బలమైన నాయకుడిని విమర్శిస్తే తన ఉనికిని కాపాడుకోవచనే ధోరణిలో నిన్న మాట్లాడిన తీరు కనిపిస్తుందన్నారు.కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తల మధ్య ఎంతో ఐక్యత ఉందన్నారు. మాలోని ఏ ఒక్కరికి అధిష్టానం టికెట్ కేటాయించైనా,మేము కలిసికట్టుగా పోరాడి వైసిపి అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పారు. నీచమైన రాజకీయాలు చేసే కొత్తకోట లాంటి నాయకుడు నియోజకవర్గంలో ఉండడం సిగ్గుచేటు అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ కన్వీనర్ కృష్ణారెడ్డి, గూడూరు ఎంపీపీ సునీత, సంధ్య విక్రమ్ కుమార్,ఈశ్వర రెడ్డి,రమేష్ నాయుడు, రవికుమార్ రెడ్డి, కరెంటు మల్లారెడ్డి,తేనేశ్వర్ రెడ్డి,కట్టెల శ్రీనివాసులు, సోమన్న,వెంకటేష్, లింగమూర్తి, రాంపురం శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

28న కూరగాయల మార్కెట్ బహిరంగ వేలం

విశాలాంధ్ర - ఆస్పరి : ఈనెల 28న మేజర్ గ్రామపంచాయతీ కూరగాయల మార్కెట్ బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు మేజర్ పంచాయతీ ఈవో రామాంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక గ్రామ సచివాలయ కేంద్రం-1లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ పత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సర్పంచ్ రాధమ్మ అధ్యక్షతన ఈ కూరగాయల వేలంపాట పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన పాటదారులు రూ.2 లక్షలు డిపాజిట్ చేయాలని, రెవెన్యూ అధికారులు ధ్రువీకరించిన పొలం సాల్వెంట్ సర్టిఫికేట్ తీసుకురావాలన్నారు. పంచాయితీలో పెండింగ్ బకాయిలు ఉన్నవారు ఈ వేలం పాటకు అనర్హులని తెలిపారు. .

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని బల్లెకల్ గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చేపట్టడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ లోకేష్ తెలియజేశారు.శనివారం తాగునీటి పైప్లైన్ లీకేజీలను గుర్తించి మరమ్మత్తులు చేయిస్తూ ఆయన విశాలాంధ్ర పత్రికతో మాట్లాడారు. గ్రామంలో మౌలిక సదుపాయాలలో భాగమైన తాగునీటి సమస్య ప్రధానమైనదని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తరచుగా తాగునీటి ఇబ్బందులను పరిష్కరించే దిశలో సర్పంచులు కృషి చేయాలని సూచిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గ్రామంలో ఎక్కడైనా తాగునీటి ఇబ్బందులు దర్శనమిస్తే తమ దృష్టికి తీసుకువచ్చే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సంపూర్ణమైన భరోసాతో గ్రామాన్ని అభివృద్ధి వైపు దూసుకు వెళుతుందని చెప్పుకొచ్చారు.

28న ఆర్డీవో కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర- పత్తికొండ: ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సమీర్, శివలు తెలిపారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు పూర్తయిన ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ అధికారులకు పలుమార్లు విన్నవించిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు.జిల్లావిద్యాశాఖ అధికారులు అలసత్వం వీడి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, రమేష్, పవన్ పాల్గొన్నారు.

థెరీసా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలోని స్థానిక నారాయణ ప్రైమ్ స్కూల్లో మదర్ థెరీసా 113వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్కూలు హెడ్ మాస్టర్ నరేష్ అచారి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఐక్యమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతోమంది అనాధలకు ప్రేమను పంచినది మదర్ థెరిసా అని అన్నారు. భారతదేశంలో మదర్ థెరీసా సేవలు స్మరించుకుంటూ యావత్ ప్రజానీకం స్మరించుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయత్రి, పద్మావతి, జ్యోత్స్న, సతీష్ కుమార్, అంజినమ్మ, రేష్మా, గంగమ్మ, బాలు, సంజన్న, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్స్, ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలని ఆర్యుఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో కాంట్రాక్ట్ లెక్చరర్లు ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని నమ్ముకుని విధిని నిర్వహిస్తున్నారని,వారికి మొండి చేయి చూపడంలో ఏపీ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. రాష్ట్రం,దేశం బాగుండాలంటే చదువుతోనే సాధ్యమవుతుందని, చదువు చెప్పేవు గురువుల బాగుంటే సాధ్యపడుతుందని, కాంట్రాక్ట్ గురువుల పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.చాలీచాలని వేతనాలతో కాంట్రాక్టు ఉపాధ్యాయులలో కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కాంట్రాక్టు లెక్చరర్స్ ఉపాధ్యాయుల పోస్టులను పర్మినెంట్ చేసే జీతాలు పెంచి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రవి, మునిస్వామి, హేమంత్, రాకేష్,వంశి,రాఘవేంద్ర,వికాస్, మోజేష్‌లు పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతరంగా పోరాడుతా

విశాలాంధ్ర - హెూలగుంద : జిల్లాలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం నిరంతరంగా పోరాడుతానని నూతనంగా ఎన్నికైన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ అన్నారు ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలన్నీ కల్పించడానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. జిల్లా ఎస్ టియు భవనం నందు జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభల్లో కర్నూలు జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పి.శ్రీరంగ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ మాట్లాడుతూ ఏఐఎస్ఎప్ కార్యకర్త నుండి మండల, తాలూకా జిల్లాస్థాయి వరకు తీసుకెళ్లిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ కు రుణపడి ఉంటానని తెలియజేయడం జరిగింది. విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని వారన్నారు.

అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షుడి గా నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోబడిన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్య ఏఐఎస్ఎఫ్జిల్లా నూతన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రమితికి జిల్లా సమితి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

హౌసింగ్ అధికారిని నిలదీత

విశాలాంధ్ర- వెల్దుర్తి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు తాసిల్దార్ శివ రాముడు అధ్వారములో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు బొమ్మన సరళ రెడ్డి జడ్పిటిసి సభ్యుడు సుంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు హౌసింగ్ అధికారిపై జడ్పిటిసి సుంకన్న మండిపడ్డాడు హౌసింగ్ కట్టించుకున్న వారికి బిల్లులు పడలేదని హౌసింగ్ బేస్మట్టం వేసి అది అలాగే ఉన్నాయని ఎలక్షన్లు దగ్గర పడుతున్నాయి మేము ప్రజల వద్దకు ఎలా వెళ్లాలని ప్రజలు నిలదీసి మమ్మల్ని అడిగితే అడుగుతారు మీరు ఎలాగైనా పనులు పూర్తిచేసి చేయాలని అన్నారు సాదాసీదాగా సరసభ స్వామి ముగించేశారు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర -కౌతాళం: సమాజ సేవకు ధన , జన బలం అవసరం లేదని మంచి మనసు ఉంటే చాలని, "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న" అని చాటి చెప్పిన మహెూన్నత మాతృమూర్తి మదర్ తెరిసా 113వ జయంతి వేడుకను శనివారం ప్రతిభ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ఉపాధ్యాయ బృందం మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం ఉందని కాబట్టి ప్రతి విద్యార్థిని బాగా శ్రద్ధగా క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో మానవతా దృక్పథంతో సమాజ సేవ చేస్తూ ముందడుగు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

భారత్ అందించిన అరుదైన క్రీడా కర్రసాము

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ప్రపంచానికి భరత్ అందించిన అరుదైన క్రీడా కర్రసాము(సిలంబం)అని, అలాంటి క్రీడకు ప్రస్తుతం గుర్తింపు లభించడం అభినందనీయమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రలజీస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. శనివారం నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కర్ర సాము క్రీడా పోటీలను డాక్టర్ శంకర్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్ర సాము విద్య క్రీడా సంఘం కార్యదర్శి రాఘవేంద్ర ,గోపి తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆధునిక ఆయుధాలు లేని రోజుల్లోనే కర్ర సాము ద్వారా ప్రత్యర్థులను ఎదుర్కొనే వారని చెప్పారు. ప్రాచీన కాలంలో ఆత్మరక్షణకు కర్రాము ఎంతో ఉపయోగపడేదని వివరించారు. అలాంటి క్రీడకు మళ్లీ పూర్వ వైభవం లభించడం అభినందనీయమని చెప్పారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈనెల 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బహుమతులను అందజేస్తారని వివరించారు. కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఎప్పుడూ ముందు ఉంటానని డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు.కార్యక్రమంలో కర్ర సాము విద్య క్రీడా సంఘం కార్యదర్శి రాఘవేంద్ర ,గోపి తదితరులు పాల్గొన్నారు .

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర- ఆస్పరి : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి హామీ పనులపై 16వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభను ఎంపీడీవో రాణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 2022, 2023 ఆర్థిక సంవత్సరాల్లో వేతనాల కింద 8 కోట్ల 3 లక్షలు, మెటీరియల్ కింద 13 లక్షలు మొత్తం రూ.8 కోట్ల 16 లక్షలతో చేపట్టిన పనులపై గత వారం రోజుల నుంచి ఆయా గ్రామపంచాయతీలలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా పంచాయితీల వారిగా డిఆర్పీలు పనుల వివరాలను ఖర్చయిన మొత్తాన్ని కూడా జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను చదివి వినిపించారు. సామాజిక తనిఖీ బృందాలు పరిశీలించి గుర్తించిన అవకతవకలపై కూడ చర్చించారు. తనిఖీలో రూ.17,080 అవినీతిని గుర్తించి రికవరీ కింద జరిమానా విధించారు. అనంతరం డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, అడిషనల్ పీడీ సలీం భాష లు ఉపాధిహామీ పథకం సిబ్బందికి పలు సూచనలు సలహాలను తెలియపరిచారు. ఉపాధి హామీ పనులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, పనులను నాణ్యవంతంగా చేయించి సకాలంలో కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు. భూగర్భజాలాలు నిల్వ ఉండే విధంగా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ సామాజిక తనిఖీ బహిరంగ సభలో జిల్లా అంబుడ్స్ మెన్ చంద్రశేఖర్, ఏపిడి పక్కిరప్ప, ఎస్.ఆర్.పి మల్లికార్జున, ఏపీఓ కళ్యాణ్ చక్రవర్తి, డిఆర్పీలు, వివిధ గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచులు, ఎంపీటీసీలు మరియు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

జగన్ తోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర- పెద్దకడబూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని వైకాపా రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు . శనివారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఈఓఆర్డి జనార్ధన్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకోరావాలని తెలిపారు. బిసి కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అలాగే కరెంటు స్తంభాలు కావాలని కాలనీ వాసులు ప్రదీప్ రెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, వైస్ ఎంపీపీ ఇర్ఫాన్ దేశాయ్, సర్పంచ్ ఇస్మాయిల్, నాయకులు రవిచంద్రా రెడ్డి, గజేంద్రరెడ్డి, విజయేంద్ర రెడ్డి, పూజారి ఈరన్న, చంద్రశేఖర్, సత్యగౌడ్, విజయ కుమార్, నర్సింగప్ప, విద్యాకమిటి చైర్మన్ నాగేష్, ఉచ్చప్ప, వైస్ చైర్మన్ చిన్న తిక్కన్న, లక్ష్మన్న, జాము మూకన్న, ముక్కరన్న, అర్లప్ప, షేర్ ఖాన్, ఆర్ ఐ మహేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ లు మల్లయ్య, వేణుగోపాల్, గోవిందు, సాయికుమార్, ఏపీవో రామన్న, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కోట్లను విమర్శించే స్థాయి బి.వై.కి లేదు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత కర్నూలు నగర మేయర్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు బి వై రామయ్యకు లేదని, కర్నూలు జిల్లాను అభివృద్ధి ఎవరు చేశారో కొండారెడ్డి బురుజు దగ్గర చర్చించ దానికి సిద్ధమా! అంటూ..టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ మచాని శివ కుమార్ లు సవాల్ విసిరారు. శనివారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయము నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టిడిపి నేతలు మాట్లాడుతూ... కర్నూలు జిల్లా అభివృద్ధికి ఆద్యులు కోట్ల కుటుంబమేనని వాస్తవాలు తెలిసి కేవలం జగన్ మెప్పు కోసమే బి.వై.రామయ్య కోట్ల పై అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి దగ్గర రాజకీయ ఓ నామాలు నేర్చుకుని నేడు తిన్నింటి వాసాలు లెక్క పెట్టే విధంగా మాట్లాడడం సరికాదని మండిపడ్డారు. వైయస్సార్సీపి పార్టీలోనే నీకు దిక్కు లేదు, కర్నూలు నగరం అభివృద్ధి పనులలో పర్సంటేజీల కోసం మీ పార్టీ నేతలే నిన్ను దేహశుద్ధి చేసింది మరిచిపోయారా! అని ఆరోపించారు. జిల్లాలో శాశ్వత పనులకు శ్రీకారం చుట్టింది కోట్ల కుటుంబ మేనని ఎల్.ఎల్.సి. ఆధునికరణ,రైల్వే ఆధునికరణ,కర్నూల్ సిటీ అభివృద్ధికి,పల్లె,పల్లెకు త్రాగునీరు,సాగునీరు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయింపు వంటి పనులు ఎవరు చేశారో నీకు తెలియదా రామయ్యా! అని ప్రశ్నించారు. జిల్లాలో నీళ్ల తీసుకురావాలన్నా, నిధులు కేటాయించాలన్న, నియామకాలు చేపట్టాలన్న వారికే సాధ్యమన్నారు.మీ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారే తప్ప అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. మీరు పదవుల కోసం పార్టీలు మారారు.మా నాయకుడు కోట్ల వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం, అండర్ గ్రౌండ్ పైపులైన్ పెండింగ్ ప్రాజెక్టుల కోసం రాజకీయ మార్పు కోరారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీకు, మీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు దమ్ము ధైర్యం ఉంటే పెండింగ్ ప్రాజెక్టుల పనులను ప్రారంభించేలా ముఖ్యమంత్రి జగన్ పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. పదే పదే "కోట్ల"పై బురదజల్లే వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బి.వై. రామయ్య ను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులే రాకపోతే.. సమస్యలు ఎవరికి చెప్పాలి

విశాలాంధ్ర - హెూలగుంద : మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నూర్జహాన్ బి అధ్యక్షతనలో శనివారం ప్రారంభం కాగా సమావేశానికి విద్యుత్ ఆర్అండ్‌బి ఇతర అధికారులు రాకపోవడంతో అధికారులే రాకపోతే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటూ ఎంపిటిసి సభ్యులు సర్పంచులు ఆరోపించారు. సంబంధిత అధికారులే హాజరు కాకపోతే సమావేశం ఎందుకని ప్రశ్నించారు అధికారులందరూ తప్పకుండా సమావేశానికి వచ్చేంతవరకు సమావేశాన్ని నిర్వహించబోమంటూ ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు ఎంపీపీ జడ్పిటిసి బహిష్కరించారు ఎం డి ఓరాధ సమాధానమిస్తూ అధికారులకు సమాచార పత్రాన్ని అందించామని అన్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు లేదంటూ సమావేశాన్ని బహిష్కరించడం పట్ల మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిటిసిలు మల్లికార్జున శివన్న ఊరుకుందప్ప రత్నమ్మ రాజేశ్వరి మండల ఉపాధ్యక్షురాలు గాధమ్మ మహాదేవమ్మా సర్పంచులు బహిష్కరించారు.

దాతల సహకారం మరువలేనిది...

విశాలాంధ్ర- ఆస్పరి : ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహంలో మౌలిక వసతుల కల్పనలో దాతల సహకారం మరువలేనిదని సర్పంచ్ గూళ్యం హరికృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధికార అధికారి వెంకట లక్ష్మమ్మలు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న హెూతూరులో ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన హాస్టల్ గదులను సర్పంచ్ గూళ్యం హరికృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారి అనిమిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ సర్పంచ్ సహకారంతో గ్రీన్ టీ సభ్యులు, తోటి వార్డెన్ లు, మిత్రులతో కలిసి రూ.4 లక్షలతో డైనింగ్ హాలు మరియు వసతి గదిని నిర్మించడం జరిగిందన్నారు.